# వర్షాకాల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

**– వైద్య & ఆరోగ్య శాఖ కార్యక్రమాలపై అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి సమీక్ష**

రంగారెడ్డి -- ప్రభాత సూర్యుడు రంగారెడ్డి జిల్లాలో అమలవుతున్న వివిధ వైద్య, ఆరోగ్య శాఖ కార్యక్రమాల పురోగతిపై అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి బుధవారం సమీక్ష నిర్వహించారు. కొంగర కలాన్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (×ణూజ) సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో పలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును అధికారులు పరిశీలించారు.




ఈ సందర్భంగా తల్లి–శిశు ఆరోగ్య సేవలు, జాతీయ టీకాల కార్యక్రమం, క్షయవ్యాధి నియంత్రణ, కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, నేషనల్ డీ–వార్మింగ్ డే కార్యక్రమం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. అలాగే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో జ్వరాలపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, అవసరమైన మందులు, పరీక్షా కిట్లు, వైద్య సిబ్బంది ప్రతి వైద్య సంస్థలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలకు అనుగుణంగా సమర్థవంతంగా అమలు చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని డా. కిరణ్మయి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి, ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారులు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల నోడల్ అధికారులు, జిల్లా స్థాయి వైద్య అధికారులు పాల్గొన్నారు.

# రంగనాయక సాగర్‌లోకి నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి: దర్గపల్లి గ్రామ ప్రజల విజ్ఞప్తి

ప్రభాత సూర్యుడు – నంగునూరుకాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్‌లోకి వెంటనే నీటిని విడుదల చేసి, దర్గపల్లి వాగు ద్వారా చెక్‌డ్యామ్‌లను నింపి రైతులు తమ పంటలను సాగు చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని దర్గపల్లి గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేశారు. గత రెండు నెలలుగా సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటల సాగు ప్రారంభించే పరిస్థితి లేక ఆందోళన చెందుతున్నామని వారు తెలిపారు. కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి రంగనాయక సాగర్‌కు నీటిని విడుదల చేస్తే చెక్‌డ్యామ్‌లు నిండి భూగర్భ జలాలు పెరగడంతో పాటు రైతులకు అవసరమైన సాగునీరు అందుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా దర్గపల్లి సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రైతులకు అవసరమైన సమయంలో సాగునీరు విడుదల చేయడంతో పాటు, సరిపడా యూరియా అందించడం, రైతు బంధు వంటి పథకాల ద్వారా పెట్టుబడి సహాయం అందించి రైతులకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కాళేశ్వరం పంపులను వెంటనే ప్రారంభించి, రంగనాయక సాగర్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.




# ఇర్కోడ్ గ్రామంలో ఘనంగా వారాహి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు



ప్రభాత సూర్యుడు – సిద్దిపేట రూరల్ సిద్దిపేట రూరల్ మండలంలోని ఇరుకోడ్ గ్రామంలో శ్రీ వాసుదేవా శ్రీకృష్ణ కమిటీ ఆధ్వర్యంలో స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సర ఆషాఢ మాస శుద్ధ పాడ్యమి సందర్భంగా స్వయంభువుగా వెలిసిన శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, హారతులు నిర్వహిస్తూ అమ్మవారిని విశేషంగా ఆరాధిస్తున్నారు. గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతుండగా, భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. ఈ నవరాత్రి ఉత్సవాలకు ఇరుకోడ్ గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారు. శ్రీ వాసుదేవా శ్రీకృష్ణ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి, ప్రసాద వితరణ, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పిస్తున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పిన ఈ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా కొనసాగుతుండగా, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ పనులతో తాత్కాలిక విద్యుత్ అంతరాయం



ప్రభాత సూర్యుడుఆలేరు నియోజకవర్గం మాటూరు, జూలై 15: -- ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం మాటూరు గ్రామంలో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం (జూలై 15) ఉదయం 11:30 గంటల నుంచి గ్రామంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. సబ్‌స్టేషన్‌కు సంబంధించిన సాంకేతిక పనులను సురక్షితంగా నిర్వహించేందుకు విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. మాటూరు గ్రామానికి భవిష్యత్తులో మరింత నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ సబ్‌స్టేషన్ నిర్మాణం కీలకమని అధికారులు పేర్కొన్నారు. పనులు జరుగుతున్న సమయంలో గ్రామ ప్రజలు సహకరించాలని, తాత్కాలిక అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని విద్యుత్ శాఖ విజ్ఞప్తి చేసింది. విద్యుత్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పనులు పూర్తయిన వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించనున్నట్లు అధికారులు తెలిపారు.

# రామంతాపూర్ యాదవ సంఘంలో ఉచిత వైద్య శిబిరం



ఉప్పల్, జూలై 15ప్రభాత సూర్యుడు రామంతాపూర్ గోకుల్‌నగర్ ఆర్టీసీ కాలనీలోని రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో అపోలో సంస్థ సహకారంతో ఈ నెల 18వ తేదీ (శనివారం) ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరిగే ఈ శిబిరంలో కొలెస్ట్రాల్ పరీక్ష, రక్తపోటు పరీక్ష, ర్యాండమ్ బ్లడ్ షుగర్ పరీక్ష, దంత పరీక్ష, కంటి పరీక్ష, స్త్రీరోగ నిపుణుల సలహాలు, వైద్యుల సూచన మేరకు ఈసీజీ, ఆడియోమెట్రీ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్ సంప్రదింపులు ఉచితంగా అందించనున్నారు. ఈ అవకాశాన్ని రామంతాపూర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి చేట్టబోయిన అశోక్ యాదవ్, పీ. రఘు యాదవ్, రాము యాదవ్, ఆనంద్ యాదవ్ కోరారు.

# సర్ ప్రక్రియలో నిర్లక్షం..!

**– ఇంటింటికీ వెళ్లాల్సిన బిఎల్‌ఓలు కౌంటర్లకే పరిమితం**
**– ఫారాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం.. ఓటర్లపై దురుసు ప్రవర్తనపై**
**– బీజేపీ నాయకుడి కార్యాలయం ముందు ప్రత్యేక కౌంటర్లు ?**




మన్సూరాబాద్ -- ప్రభాత సూర్యుడుప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం నాగోల్ సర్కిల్ పరిధిలో వివాదాలకు కేంద్రబిందువుగా మారుతోంది. ఓటర్లకు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందజేయాల్సిన బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఓలు) సర్ నియమాలకు విరుద్ధంగా కొందరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి విధులు నిర్వహిస్తుండగా, ఆ కౌంటర్లను స్థానిక బీజేపీ నాయకుడి కార్యాలయం ముందు ఏర్పాటు చేయడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ అధికారిక కార్యక్రమానికి సంబంధించిన కౌంటర్లు రాజకీయ పార్టీ కార్యాలయం వద్ద ఎందుకు ఏర్పాటు చేశారంటూ ఓటర్లు, ఇతర రాజకీయ పార్టీల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ''ఇది ప్రభుత్వ కార్యక్రమమా.. లేక పార్టీ కార్యక్రమమా..?'' అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, మన్సూరాబాద్ డివిజన్ చిత్రసీమ కాలనీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బిఎల్‌ఓ దావ నరేష్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ఫారాలు అందించాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రజలనే కౌంటర్ల వద్దకు రప్పిస్తున్నారని విమర్శిస్తున్నారు. అంతేకాకుండా, ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ విషయంలో నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తూ, ఫారాల బండిల్ చూపించి "మీ పేరు ఉంటే తీసుకోండి, లేకపోతే మాకు సంబంధం లేదు'' అనే రీతిలో వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కొంతమంది ప్రజలతో దురుసుగా మాట్లాడుతున్నారనే ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ప్రత్యేకంగా ప్రభుత్వ కార్యక్రమాన్ని రాజకీయ రంగు పులుముతున్నారనే ఆరోపణలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. బిఎల్‌ఓలు తటస్థంగా వ్యవహరించాల్సిన సమయంలో కొందరు స్థానిక రాజకీయ నాయకులతో కలిసి పనిచేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత సూపర్వైజర్లు, ఎన్నికల అధికారులు వెంటనే ఈ అంశంపై దృష్టి సారించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో రాజకీయ జోక్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సంపత్ స్పందన**

ఈ అంశాన్ని ప్రభాత సూర్యుడు ప్రతినిధి నాగోల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సంపత్ దృష్టి తీసుకొనిపోగా ఆయన స్పందిస్తూ.. ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం పూర్తిగా ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం నిర్వహిస్తున్న ప్రభుత్వ కార్యక్రమమని, దీనికి ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రతి అర్హ ఓటరికి ఎన్యుమరేషన్ ఫారాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎక్కడైనా లోపాలు లేదా ఫిర్యాదులు ఉంటే వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు. బిఎల్‌ఓ నరేష్‌పై వస్తున్న ఫిర్యాదుల విషయమై విచారణ నిర్వహించి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు. సర్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

# పల్లె ప్రగతికి పట్టుగోమ్మ సీఎం రేవంత్ రెడ్డి

**పారదర్శక పాలన అందించాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం**
**మోత్కులగూడలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్నగర్ ప్రభాత సూర్యుడు (జూలై 14 )పల్లెలను పట్టణాలను తీసిపోని రీతిలో అన్ని మౌలిక వసతులతో నిర్మించాలన్నదే సీఎం రేవంత్ రెడ్డి,లక్ష్యంగా పెట్టుకొని ప్రగతి వైపు అడుగులు వేస్తున్నారని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు, బుధవారం నందిగామ మండలం మోత్కులగూడ గ్రామంలో డిఎమ్ ఎఫ్ టి నిధులు రూ. 5.50 లక్షలు, అండర్ డ్రైనేజ్ రూ. 5.50 లక్షలు, మోత్కులగూడ నుండి కేసారం వరకు రూ. 1 కోటి 60 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అలాగే ఫరూక్నగర్ నుండి వయా ఈదులపల్లి వరకు రూ. 5.60 కోట్లు ఎంఎంఆర్ గ్రాండ్స్ నుండి నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పల్లెలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాపాలన ప్రగతి పథంలో పయనించడం గర్వకారణం అన్నారు. ప్రగతి తమ అభిమతమని పారదర్శక పాలన అందించడమే తమ లక్ష్మన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ చక్రధర్ గౌడ్,మాజీ ఎంపీపీ ఏం శివశంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మోత్కుల సర్పంచ్ జట్ట లావణ్య రమేష్, సర్పంచులు కొమ్ము కృష్ణ, బుగ్గ సాలయ్య, మల్లేష్, గొర్లపల్లి అశోక్, మంకాల శ్రీశైలం, ఈదులపల్లి మాజీ సర్పంచ్ స్వామి, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి,డైరెక్టర్ నరసింహులు గౌడ్, మోత్కుల గూడ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జట్టరాజు, మాజీ సర్పంచ్ వాన రాసి ఎల్లమ్మ, నర్సింలు, శంకరయ్య, హరీష్ , మహేందర్ ,నాయకులు పసుల బుచ్చయ్య, ధరూర్ సతీష్ పటేల్, ఆవుల మంద శివశంకర్,ఏఎంసీ డైరెక్టర్ నర్సింలు,కావలి కృష్ణ, అన్వర్ పాష, గుండాల వేణు, చంద్రశేఖర్ గౌడ్, గునుగుర్తి నవీన్ గౌడ్, సీతారాం, సత్యనారాయణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, మాణిక్యం, ప్రభు, చిందం నర్సింలు, పిట్టల రాములు గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాటూరు గ్రామంలోసిసి రోడ్డు ప్రారంభం



మధిర రూరల్ జూలై 15 ప్రభాత సూర్యుడుమండలం పరిధిలో మాటూరు గ్రామంలో సిసి రోడ్డును ప్రారంభించిన ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేదల సంక్షేమాలు పేదలకే అందాలని ఇందిరమ్మ రాజ్యంలో పేదలు అందరూ బాగున్నారని రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమాలు తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వస్తుందని ఇది ప్రజా ప్రభుత్వం అని ఆయన తెలిపారు నా వంతు నా నిధులతో జిల్లాలో అందర్నీ కలుపుకొని అన్ని గ్రామ పంచాయతీలకు నా వంతు నేను సహకారం అందిస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు మాటూరు సర్పంచ్ రాయబరపు పుల్లారావు మరియు గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

